## అవినీతిని వెలికి తీసేందుకే సామాజిక తనిఖీ



వివరాలు వెల్లడిస్తున్న డీఆర్పీలు

బాన్సువాడ రూరల్, ఫిబ్రవరి 13 : ఉపాధిహామీ పథకంలో అవినీతి జరగకుండా, జరిగిన అవినీతిని వెలికి తీసేందుకే సామాజిక తనిఖీ నిర్వహిస్తారని డీఆర్డీవో ఏపీడీ వామన్‌రావు అన్నారు. బాన్సువాడలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ఉపాధిహామీ సామాజిక తనిఖీ మండల ప్రజావేదికలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాన్సువాడ మండలంలో 2023 జనవరి నుంచి 2024 మార్చి 31 వరకు చేపట్టిన 227 పనులకు గాను కూలీలకు చెల్లించిన రూ.3.89 కోట్ల వేతనాల వివరాలను ఆడిట్ బృందం ప్రజావేదికలో వెల్లడించారు. 25 గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన ఆడిట్ వివరాలను డీఆర్పీలు ప్రజావేదికలో గ్రామాల వారీగా చదివి వినిపించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందికి ఫైన్ విధించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని విధుల నుంచి తొలగిస్తామని ఆయన హెచ్చరించారు. ఎంపీడీవో బషీరుద్దీన్, ఎంపీవో సత్యనారాయణరెడ్డి, ఎస్ఆర్పీ మహేశ్, ఏపీవో భిక్షపతి, టీఏలు గంగాధర్, గోపాల్, సంతోష్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్రసహాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కేసును ఛేదించిన పోలీసులు

బాన్సువాడ టౌన్, ఫిబ్రవరి 13 : బైక్ చోరీ కేసును ఛేదించినట్లు బాన్సువాడ పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. బాన్సువాడలోని రిలయన్స్ ట్రెండ్స్ లో పనిచేసే విలాస్ అనే వ్యక్తి రోజు మాదిరిగా బుధవారం దుకాణం ఎదుట బైక్‌ను పార్క్ చేశాడు. పార్క్ చేసిన ద్విచక్రవాహనం కనిపించకపోవడంతో స్థానిక పోలీసులను ఆశ్రయించాడు. రంగంలోకి దిగిన పోలీసులు సీసీ కెమెరాల సహాయంతో నిందితుడిని పట్టుకొని గురువారం రిమాండ్‌కు తరలించారు. నిందితుడు కోటగిరి మండలం కల్లూరు గ్రామానికి చెందిన గంగారాంగా గుర్తించినట్లు తెలిపారు.

### ఎమ్మెల్సీ అభ్యర్థికి ఉపాధ్యాయ సంఘాల మద్దతు

కామారెడ్డి, ఫిబ్రవరి 13 : జిల్లా కేంద్రంలోని పీఆర్టీయూ భవన్‌లో గురువారం పీఆర్టీయూ బలపరిచిన కరీంనగర్ ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి వంగా మహేందర్ రెడ్డికి మద్దతుగా 20 ప్రధాన అధ్యాపక ఉపాధ్యాయ సంఘాలు మద్ద తు తెలుపుతున్నట్లు ప్రకటించాయి. కార్యక్రమంలో 20 ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### 'నేడు తెలంగాణ బంద్'

కామారెడ్డి, ఫిబ్రవరి 13 : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా శుక్రవారం తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చినట్లు మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

### డబ్బులు చెల్లించాలి

భిక్కనూరు, ఫిబ్రవరి 13 : సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసిన సౌత్ క్యాంపస్ విద్యార్థులు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత నవంబర్ నెలలో చేపట్టిన కుల గణన సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేశామని, తమకు డబ్బులు చెల్లించాలని కోరారు.

## రైతు భరోసాను పూర్తి స్థాయిలో అమలు చేయాలి



మాట్లాడుతున్న భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు విఠల్ రెడ్డి

కామారెడ్డి, ఫిబ్రవరి 13 : రుణమాఫీ, రైతు భరోసా పూర్తి స్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు విఠల్‌రెడ్డి అన్నారు. భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గురువారం రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవికాలం వచ్చిందని, నిరంతరంగా విద్యుత్ ఉండేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబీర్ ఆనంద్‌రావు, సహకార కార్యదర్శి కొమిరెడ్డి పెద్ద అంజన్న, జోనల్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు విఠల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు పాల్గొన్నారు.

### యుద్ధభేరి వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

మాచారెడ్డి, ఫిబ్రవరి 13 : పాల్వంచలోని జడ్పీహెచ్ఎస్‌లో గురువారం నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో యుద్ధభేరి వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. టీఎస్‌సీపీఎస్ఈయూ ఆధ్వర్యంలో మార్చి 2న హైదరాబాద్‌లో ధర్నా చౌక్ వద్ద యూపీఎస్ విధానానికి వ్యతిరేకంగా తలపెట్టిన యుద్ధభేరిని విజయవంతం చేయాలని కోరుతూ వాల్‌పోస్టర్లను ఎంఈవో రామ్‌మనోహర్‌రావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షుడు కుంట ఎల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, అని ల్, లింగం, ప్రశాంత్, రాజు, మహేశ్, స్రవంతి పాల్గొన్నారు.

### పూరిగుడిసె దగ్ధం

బాన్సువాడ రూరల్, ఫిబ్రవరి 13 : బాన్సువాడ మండలం హన్మాజీపేట్ గ్రామ పంచాయతీ పరిధిలోని చత్రునాయక్ తండాలో బుధవారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని కమలాబాయి, మాణిక్‌రావుకు చెందిన పూరిగిడిసె దగ్ధమైంది. పూరిగుడిసెకు నిప్పు అంటుకోవడంతో బాధితులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా, ఫైరింజన్ అక్కడి చేరుకొని మంటలు అర్పింది. ప్రమాదంలో రూ.90వేల నగదు, రెండు తులాల బంగారు నగలతోపాటు పట్టాదారు పాసు పుస్తకాలు, వంట సామగ్రి దుస్తువులు పూర్తిగా కాలిపోయాయని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు.

### బోధనోపకరణాలను ప్రదర్శించాలి

మాచారెడ్డి, ఫిబ్రవరి 13 : బోధనోపకారణాలను ప్రదర్శిస్తూ పాఠాలు బోధించాలని మాచారెడ్డి, పాల్వంచ ఎంఈవోలు దేవేందర్‌రావు, రామ్‌మనోహర్‌రావు అన్నా రు. పాల్వంచ జడ్పీహెచ్ఎస్‌లో గురువారం టీఎల్ఎం(టీచర్ లర్నింగ్ మెటీరియల్)ను పరిశీలించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటాచారి, గోవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్, సీఆర్పీలు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు

సబ్ కలెక్టర్ కిరణ్మయి



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

బాన్సువాడ రూరల్, ఫిబ్రవరి 13 : కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని, ప్రతి విద్యార్థి ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని లక్ష్మీనర్సింహా స్వామి కల్యాణ మండపంలో డివిజన్ స్థాయి ఎస్సీ, ఎస్టీ, బీసీ అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో పదో తరగతి వసతిగృహ విద్యార్థులకు విజయ స్ఫూర్తి ప్రేరణ అవగాహన కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పదో తరగతి ఎంతో కీలకమని, రాబోయే వార్షిక పరీక్షలకు కష్టపడి చదవి ఉత్తీర్ణులు కావాలని సూచించారు. కార్యక్రమంలో వసతిగృహ వార్డెన్లు లక్ష్మణ్, పవన్, శివరాం, గంగాసుధా, విజయభారతి, విజయశాంతి, చంద్రకాంత్, శారద, సందీప్, కృష్ణ, దశరథ్, చక్రధర్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ సదస్సును విజయవంతం చేయాలి

కామారెడ్డి, ఫిబ్రవరి 13 : ఫాసిస్ట్, కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో ఈ నెల 28వ తేదీన నిర్వహించే జాతీయ సదస్సును విజయవంతం చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు రామకృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను బీజేపీ ప్రభుత్వం పరిష్కరించకుండా మతం పేరిట చిచ్చు పెడుతుందని అన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి సురేశ్, సభ్యులు ప్రకాశ్, అనిస్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అవార్డు గ్రహీత బాలుకు సన్మానం

కామారెడ్డి, ఫిబ్రవరి 13 : కామారెడ్డి కర్షక్ బీఎడ్ కళాశాలలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న బాలు ఇటీవల దేశంలో ప్రతిష్టాత్మకమైన ఇండియన బుక్ ఆఫ్ రికార్ట్స్, శ్రీసాయి సేవా భగవాన్ ఉత్తమ జాతీయ సేవా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో బాలును కళాశాల యాజమాన్యం సన్మానించింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రజీద్, అధ్యాపకులు చరణ్‌గౌడ్, కిషన్, భీమాగౌడ్, మమత, నర్సింహులు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేయాలి



మాట్లాడుతున్న ఆర్మడ్ రిజర్వు డీఎస్పీ యాకూబ్ రెడ్డి

కామారెడ్డి, ఫిబ్రవరి 13 : విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేయాలని, సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొవాలని ఆర్మడ్ రిజర్వు డీఎస్పీ యాకూబ్‌రెడ్డి అన్నారు. ఎస్పీ సింధూశర్మ ఆదేశాల మేరకు ఎస్పీ కార్యాలయంలో పోలీసు కానిస్టేబుళ్లకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కానిస్టేబుళ్లు వీవీఐపీ విధులు ఎలా నిర్వర్తించాలి, ప్రజలతో ఎలా మెలగాలి, బందోబస్తు డ్యూటీకి వెళ్లినప్పుడు డ్యూటీ ఎలా చేయాలని తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ఆర్ఐలు సంతోష్‌కుమార్, నవీన్ కుమార్, కృష్ణ, సీఐలు చంద్రశేఖర్, తిరుపతయ్య, నరేశ్, రామన్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

### అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

బీబీపేట్(దోమకొండ)/నస్రుల్లాబాద్, ఫిబ్రవరి 13 : దోమకొండలోని ఎంపీడీవో కార్యాలయంలో పలు పార్టీల రాజకీయ నాయకులతో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా విడుదలైన పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాలో ఏమైనా అభ్యంతరాలు, సూచనలు ఉంటే శుక్రవారం(నేడు) లోగా తెలియజేయాలని పేర్కొన్నారు.

తుది జాబితా ఈ నెల 15న ప్రచురిస్తామన్నారు. కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. బీర్కూర్‌లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పార్టీల నాయకులతో ఎంపీడీవో భాను ప్రకాశ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన



ఆర్గొండలో వసతులపై చర్చిస్తున్న ఎమ్మెల్యే

రాజంపేట్, ఫిబ్రవరి 13 : మండలంలోని ఎల్లారెడ్డి నియోజకవర్గం పరిధిలో ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు బస్వన్నపల్లి, ఆర్గొండ, కొండాపూర్, గుండారం, సిద్దాపూర్ తదితర గ్రామాల్లో గురువారం పర్యటించారు. ఆర్గొండ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాలలో మౌలిక సదుపాయాల గురించి స్థానిక నాయకులతో చర్చించారు. 'మనఊరు మనబడి'కి సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వీలైనంత త్వరగా మంజూరు చేయిస్తానని అన్నారు.

### రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నస్రుల్లాబాద్, ఫిబ్రవరి 13 : బీర్కూర్ మండలంలోని బైరాపూర్ గ్రామ శివారులో బుధవారం రాత్రి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. నిజామాబాద్ జిల్లా పొతంగల్ మండలం కొడిచర్ల గ్రామ శివారులోని మంజీరా పరీవాహక ప్రాంతం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

### రెండు ట్రాన్స్‌ఫార్మర్ల బిగింపు

మాచారెడ్డి, ఫిబ్రవరి 13 : మండలంలోని లచ్చాపేట గ్రామంలో కొన్ని రోజుల నుంచి లో-వోల్టేజీ సమస్య ఉండడంతో గ్రామస్తులు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అధికారులు గురువారం గ్రామంలో 25 కేవీ ఉన్న రెండు ట్రాన్స్‌ఫార్మర్లను బిగించారు. లో-వోల్టేజీ సమస్య పరిష్కారమైనట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మాచారెడ్డి ఏఈ తిరుపతిరెడ్డి, ఎల్ఐ వెంకటేశం, లైన్‌మన్ దేవరాజు పాల్గొన్నారు.

### సినీ ఫక్కీలో రూ. 2లక్షలు చోరీ

బాన్సువాడ రూరల్, ఫిబ్రవరి 13 : బాన్సువాడ పట్టణంలో ఓ కారులో నుంచి రూ.2లక్షలు చోరీకి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాన్సువాడ మండలం ఇబ్రహీంపేట్ తండా గ్రామానికి చెందిన చందర్ ఇబ్రహీంపేట్‌లో కస్టమర్ సర్వీస్ పాయింట్ నిర్వహిస్తున్నాడు. రెండు రోజుల క్రితం బాన్సువాడలోని ఎస్‌బీఐ నుంచి రూ.2లక్షలు డ్రా చేసుకొని కారులో పెట్టుకున్నాడు. కొబ్బరికాయలు కొనేందుకు దుకాణం ఎదుట కారు ఆపి కొనుక్కొని వచ్చేలోగా కారులోని నగదును గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. ఈ చోరీలో ముగ్గురు ఉన్నట్లు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. బైక్‌పై ముగ్గురు వ్యక్తులు కారును గమనిస్తూ వచ్చి సినీ ఫక్కీలో చోరీ చేశారు. బాధితుడు చందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ అశోక్ తెలిపారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే సురేందర్

లింగంపేట(తాడ్వాయి), ఫిబ్రవరి13: తాడ్వాయి మండలంలోని పల్లెగడ్డ తండాకు చెందిన బర్మావత్ చందర్, అతడి భార్య లక్ష్మి మృతిచెందారు. బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ గురువారం పరామర్శించి, రూ.ఐదువేల ఆర్థిక సహాయం అందజేశారు. అశోక్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా.. వారితో మాజీ ఎమ్మెల్యే జాజాల మాట్లాడి, ధైర్యం చెప్పారు. అనంతరం నందివాడ తండాలోని సేవాలాల్, జగదాంబ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆయనవెంట నాయకులు సాయిరెడ్డి, కపిల్‌రెడ్డి, ముదాం నర్సింహులు, బత్తుల నారాయణ, ధర్మారెడ్డి, మంగారెడ్డి, రవీందర్‌రెడ్డి, రమేశ్‌రావు, భాస్కర్‌రెడ్డి, తాజొద్దీన్, వినోద్‌గౌడ్, భుజంగం, బాల్‌రెడ్డి, దత్తారెడ్డి, భరత్‌గౌడ్, బక్క రాజు, పోచయ్య తదితరులు ఉన్నారు.

### విద్యార్థులు సృజనాత్మకతను కలిగి ఉండాలి

గాంధారి, ఫిబ్రవరి 13: విద్యార్థులు సృజనాత్మకతను కలిగి ఉండాలని ఎంఈవో శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు గండివేట్, గౌరారం, పొతంగల్ కలాన్, చద్మల్‌తండా, పేట్ సంగెం పాఠశాలల్లో గురువారం ప్రజ్ఞోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యాంశాల పఠనం, హ్యాండ్ రైటింగ్, వ్యాసరచన తదితర అంశాల్లో పోటీలను నిర్వహించారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించాలి



లింగంపేట పాఠశాలలో ఎగ్జిబిట్లను ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయులు

లింగంపేట/ బిచ్కుంద, ఫిబ్రవరి13: విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా టీఎల్ఎం ద్వారా పాఠాలు బోధించాలని మండల విద్యాశాఖ అధికారి షౌకత్‌అలీ అన్నారు. లింగంపేటలోని బాలు ర ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి విద్యార్థులకు గురువారం టీఎల్ఎం మేళా నిర్వహించారు. మేళాను ప్రారంభించిన అనంతరం ఉపాధ్యాయు ల సమావేశంలో ఎంఈవో మాట్లాడారు. టీఎల్ఎంలో తయారు చేసిన ఉపకరణాల ద్వారా బో ధించడంతో విద్యార్థులకు సులభంగా అర్థం అవుతుందన్నారు. బాలుర ఉన్నత పాఠశాలలో ఏ ర్పాటు చేసిన మేళాలో ప్రదర్శించిన వాటిని విద్యార్థులు తిలకించారు. పరికరాల పనితీరు, ఉపయోగాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. బిచ్కుందలోని పెద్ద దడ్గి జడ్పీహెచ్ఎస్‌లో కాంప్లెక్స్ హెచ్ఎం విశ్వేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టీఎల్ఎం మేళాను ఎం ఈవో శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. ఉపాధ్యాయులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. కాంప్లెక్స్ సెక్రెటరీ బాలయ్య, ఉపాధ్యాయులు వాసరే నాగ్‌నాథ్, ఆంజనేయులు, రాంరెడ్డి, వినీత తదితరులు పాల్గొన్నారు.

### యుద్ధభేరి పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

లింగంపేట, ఫిబ్రవరి 13: లింగంపేట బాలికల, నల్లమడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో యుద్ధభేరి పోస్టర్లను ఉపాధ్యాయులు గురువారం ఆవిష్కరించారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 2వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న యుద్ధభేరి ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్ఈయూ ఆధ్వర్యంలో పోస్టర్లు ఆవిష్కరించారు. టీటీయూ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీనివాసులు, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, సంఘ నాయకులు సూరయ్య, పద్మ, రజనీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రాలపై అవగాహన



నాగిరెడ్డిపేటలో అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో ప్రభాకర్

లింగంపేట/ నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి 13: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలపై వివిధ పార్టీల నాయకులతో లింగంపేట ఎంపీడీవో నరేశ్ గురువారం అవగాహన కల్పించారు. మండలంలోని 41 పంచాయతీల పరిధిలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం 72 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయాలని నాయకులకు సూచించారు. ఓటరు తుది జాబితా రావాల్సి ఉన్నదన్నారు. సమావేశంలో ఎంపీవో మల్హరీ, ఆయా రాజకీయ పార్టీల నేతలు నారాగౌడ్, దివిటి రమేశ్, బొల్లారం క్రాంతి, వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులకు ఎంపీడీవో ప్రభాకర్ అవగాహన కల్పించారు. మండలంలోని 25,775 ఓటర్లు ఉన్నారని, 50 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్‌లో 515 నుంచి 700లోపు ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకొనేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు. జాబితా ప్రతులను నాయకులకు అందించారు. సమావేశంలో జూనియర్ అసిస్టెంట్ అరుణ్, నాయకులు శ్రీనివాస్, దివిటి కిష్టయ్య, ఇమామ్, లక్ష్మణ్, వంశీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

PASSPORT MISSING
★I, AMPALLY RAJA GOUD S/o. AMPALLY NARA GOUD, R/o. H.No. 3-12, Vill:Dharmora, Mdl.Morthad, Dist. Nizamabad. T.S., నా యొక్క పాస్‌పోర్ట్ నెం.A2872028 గలది. తేది:15-01-2025 రోజున ధర్మోర నుండి మోర్తాడ్‌కు బైక్‌పై వెళ్ళుతుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఎవరికైనా దొరికినచో సం॥ 8008112148.
NTZ-338513

GOLD FINANCE
★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

### ఐఎఫ్‌టీ ప్యానెల్ ద్వారా బోధించాలి

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 13: ఐఎఫ్‌టీ ప్యానెల్ ద్వారా విద్యను బోధిస్తే విద్యార్థులకు తొందరగా అర్థమవుతుందని ఎంఈవో వెంకటేశం అన్నారు. గురువారం ఎల్లారెడ్డి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట మండలాల ఇంగ్లిష్ ఉపాధ్యాయులకు ఏర్పాటుచేసిన కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఇంగ్లిష్‌లో విద్యార్థులకు ప్రావీణ్యం అవసరం అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశం, టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అనిల్‌కుమార్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్‌ను ఉపాధ్యాయులు సత్కరించారు.

### 'ఉపాధి'లో కూలీల సంఖ్యను పెంచాలి

లింగంపేట(తాడ్వాయి), ఫిబ్రవరి13: ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని ఇన్‌చార్జి ఎంపీవో కృష్ణాగౌడ్ అన్నారు. తాడ్వాయి ఎంపీడీవో కార్యాలయంలో క్షేత్ర సహాయకులతో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వన మహోత్సవంలో నాటిన మొక్కలు కాపాడాలన్నారు. కూలీలకు పని కల్పించని క్షేత్ర సహాయకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చూడాలి

పంచాయతీ కార్యదర్శులకు అధికారుల సూచన



పిట్లం గ్రామపంచాయతీలో రికార్డులు తనిఖీ చేస్తున్న ఇన్‌చార్జి ఎంపీవో రాము

లింగంపేట/ పెద్దకొడప్‌గల్, ఫిబ్రవరి13: రానున్న వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చూడాలని ఎంపీడీవో నరేశ్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. లింగంపేట మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిషన్ భగీరథ నీరు రాని రోజు గ్రామంలో సరఫరా చేయడానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని, గ్రామాల్లో నాటడానికి కావాల్సిన మొక్కలను నర్సరీల్లో సిద్ధం చేయాలని సూచించారు. ఎంపీవో మల్హారీతోపాటు ఆయా పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు. వేసవిలో గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పిట్లం ఇన్‌చార్జి ఎంపీవో రాము అన్నారు. పిట్లం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు తనిఖీ చేశారు. పైపులైన్ల లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన బోర్లకు మరమ్మతు చేయించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బల్‌రాం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇద్దరు అధ్యాపకులకు నోటీసులు

గాంధారి, ఫిబ్రవరి 13: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీకి చెందిన ఇద్దరు అధ్యాపకులకు కలెక్టర్ కార్యాలయం నుంచి నోటీసులు వచ్చినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇద్దరు అధ్యాపకులు హాజరు కాలేదు. ఈ విషయమై సదరు అధ్యాపకులకు కలెక్టర్ కార్యాలయం నుంచి నోటీసులు ఇచ్చారని తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్వహించిన సమావేశానికి గైర్హాజరు కావడానికి కారణాలను ఉన్నతాధికారులతోపాటు, కలెక్టర్‌కు వివరణ ఇచ్చినట్లు సమాచారం.

### ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 13: ఎల్లారెడ్డి హౌసింగ్‌బోర్డు కాలనీలో గురువారం కొత్తగా ట్రాన్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేసినట్లు ట్రాన్స్‌కో ఎస్ఈ శ్రావణ్‌కుమార్ తెలిపారు. కాలనీలో లో వోల్టేజీ సమస్య ఉండడంతో.. వేసవిలో విద్యుత్ సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా కాలనీలో 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించామని చెప్పారు. ఆయనతోపాటు ట్రాన్స్‌కో డీఈ విజయసారథి, ఏఈ వెంకటస్వామి, లైన్ ఇన్‌స్పెక్టర్ సిద్ధేందర్‌రెడ్డి, జగదీశ్, లైన్‌మన్ శశికాంత్‌రెడ్డి తదితరులున్నారు.

### గోడ కూలి వ్యక్తి మృతి

లింగంపేట(తాడ్వాయి), ఫిబ్రవరి13: తాడ్వాయి మండలంలోని దేమే కలాన్ గ్రామంలో గోడ కూలి నారాయణ (55)మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన నారాయణ, రాములు పాత ఇంటి గోడ పనులు చేపడుతున్న సమయంలో అది కూలి వీరిపై పడింది. దీంతో తీవ్ర గాయాలైన వారిని చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించగా నారాయణ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

### అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

నిజాంసాగర్, ఫిబ్రవరి 13: మహ్మద్‌నగర్ మండలంలోని బూర్గుల్ గ్రామ శివారులో ఉన్న అటవీ ప్రాంతంలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన గురువారం వెలుగుచూసింది. ఎస్సై శివకుమార్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మల్లెల తిమ్మయ్య(48) మృతదేహాన్ని అటవీ ప్రాంతంలో గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. తిమ్మయ్య మృతిపై అనుమానం ఉన్నదని అతడి కొడుకు యేసుప్రభు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

### సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

లింగంపేట, ఫిబ్రవరి13: సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన కొద్దీ సైబర్ నేరాలు కూడా అధికమవుతున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కళా బృందం సభ్యులు అన్నారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వ్యక్తిగత వివరాలు వెల్లడించవద్దని సూచించారు. సైబర్ నేరాల బారిన పడిన వారు 1930 నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు అందించాలన్నారు. మహిళా శిశు సంరక్షణ, షీటీం కోసం 8712686094 నంబర్‌లో సమాచారం అందించాలని సూచించారు. షీ టీం సిబ్బంది సాయిలు, సుప్రజతోపాటు స్థానిక పోలీసు సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

### వాహనాల తనిఖీ

గాంధారి, ఫిబ్రవరి 13: మండలంలోని తిమ్మాపూర్ గ్రామ సమీపంలో గురువారం గాంధారి ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగాఎస్సై మాట్లాడుతూ.. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. అంబులెన్స్ వాహనాలకు దారి ఇవ్వాలని, ప్రమాదాలు జరిగితే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాలపై 1930కు ఫిర్యాదు చేయాలన్నారు. కానిస్టేబుళ్లు రమణారెడ్డి, సుభాష్, భానుప్రసాద్, సందీప్, బంతీలాల్ పాల్గొన్నారు.